


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 23 ఫిబ్రవరి 2026 4 పేజీలు


# యూరియా యాప్‌తో రైతుల తిప్పలు





**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

యూరియా యాప్ (ఫర్టిలైజర్ యాప్) వల్ల తెలంగాణ రైతులు యూరియా కొనుగోళ్లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టినప్పటికీ,సాంకేతిక సమస్యలు,యాప్ వాడడంపై అవగాహన లేకపోవడం ,స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం,యాప్‌లో సాంకేతిక లోపాలు,సైబర్ నేరగాళ్ల బెడద వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనివల్ల సమయం వృథ అవుతోందని,సరైన సమాచారం దొరకడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. (మిగతా 2లో)

- సాంకేతిక సమస్యలు,యాప్ వాడడంపై అవగాహన లేకపోవడం...
- స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం...
- సర్వర్లు సరిగ్గా పని చేయకపోవడం...
- వయసు పైబడిన రైతుల వేలిముద్రలు పడకపోవడం
- వ్యవసాయ శాఖ అధికారులు యాప్ వాడకంపై శిక్షణ ఇవ్వకపోవడం

### ఢిల్లీలో చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా

## అనేక దేశాల ప్రతినిధులు స్ఫూర్తి పొందారు

**- ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**

**- మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మన్ కీ బాత్" అంటే దేశ ప్రజలతో ప్రధాన మంత్రి ప్రత్యక్ష సంభాషణ వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ అభివృద్ధి, సాంకేతిక పురోగతి, యువతలో స్ఫూర్తి, రైతుల సాధనలు, క్రీడా రంగ విజయాలు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ వంటి అనేక అంశాలపై అవగాహన కలుగుతుంది అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్ విజయాన్ని ప్రస్తావిస్తూ, భారతదేశం సాంకేతిక రంగంలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిందన్నారు. ద్వారా జంతువులకు వైద్యం, రైతులకు, పశుసంవర్ధక రంగానికి అందుతున్న సేవలు మరియు ప్రాచీన భారతీయ గ్రంథాలను ఆధునిక సాంకేతికతతో సంరక్షిస్తున్న విధానం దేశ గౌరవాన్ని పెంచుతోందని అభిప్రాయపడ్డారు. అవయవ దానం గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించిన విషయాలను ఎమ్మెల్యే గుర్తు చేస్తూ, అవయవ దానం మహోన్నత సేవ అని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. 10 నెలల వయసు గల చిన్నారి అలిన్ చేరిన్ అబ్రహం హఠాత్తుగా మృతి చెందినప్పటికీ వారి తల్లిదండ్రులు అరుణ్ అబ్రహం, శరీన్ అబ్రహంలు ఎంతో మనోధైర్యంతో తమ కూతురి యొక్క అవయవాలను దానం చేయడం వారి మానవత్వానికి నిదర్శనమని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమంలో ప్రస్తావించడం జరిగిందని అన్నారు. డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, కేవైసీ ప్రక్రియలను అధికారిక మార్గాల్లోనే పూర్తి చేయాలని ప్రజలకు సూచించారు. "వోకల్ ఫర్ లోకల్" సందేశాన్ని అందరూ ఆచరణలో పెట్టాలని, స్వదేశీ (మిగతా 2లో)

### నత్త నడకన కొనసాగుతున్న

## పంచాయతీ భవన పనులు

**సూర్య రెంజల్**

గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన తండాలకు గ్రామపంచాయతీ భవనాలను నిర్మాణం చేస్తున్నందుకు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మాత్రం నత్తనడక గాని కొనసాగుతున్నాయి. రెంజల్ మండలంలోని మౌలాలి తాండ గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కొరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయలు మంజూరు కావడంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధిలో భాగంగా భవనానికి నిధులు మంజూరు చేసి భూమి పూజ చేపట్టారు. 2024లో భవన నిర్మాణానికి పనులు ప్రారంభించినప్పటికీ 18 నెలల కాలం పాటు అవుతున్నప్పటికీ పంచాయతీ భవన నిర్మాణ పనులు మాత్రం నత్తనడకగా కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యమా లేక, నిధులు మంజూరులో లోపమా అని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామపంచాయతీ భవనం గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనంలో కొనసాగుతూ ఉందని గ్రామస్తులు తెలిపారు. గతంలో సర్పంచుల పాలన లేకపోయినప్పటికీ, సర్పంచుల పదవీకాలం చేపట్టి మూడు నెలలు గడుస్తున్నా యన్నారు. ఇప్పటికైనా పంచాయతీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



# ఎమ్మెల్యే రమణారెడ్డి జోలికి వస్తే సహించేది లేదు

## -బిజెపి జిల్లా అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై శనివారం కాంగ్రెస్ గుండాలు జరిపిన దాడికి నిరసనగా జరిగిన పరిణామాలపై ఇక సహించేది లేదని జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చినరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చర్చకు రమ్మంటే క్యాంపు కార్యాలయంలోకి దాడికి వచ్చారని ఆరోపణలు చేసిన వ్యక్తి రావాలని పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులను వెంటవేసుకొని వచ్చి డ్రామాలు చేశారని ఆరోపించారు. మా నాయకుడు ఎమ్మెల్యే



వెంకటరమణారెడ్డి కి ప్రాణహాని ఉంది అని అన్నారు వారికి తగిన రక్షణ కల్పించాలని కోరారు నిన్న క్యాంపు కార్యాలయం పై దాడి జరిగిన తర్వాత రమణారెడ్డికి మద్దతుగా కామారెడ్డి బయలుదేరిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి పాయల్ శంకర్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని బిజెపి సీనియర్ నాయకులు ఎండల లక్ష్మీనారాయణ అని మార్గమధ్యంలో అడ్డుకొని అరెస్టు చేసి కామారెడ్డికి రానీయకుండా అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసిన నీతిగా ఉన్న రమణారెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన వెంట బీజేపీ పార్టీ మొత్తం ఉందని తెలిపారు భవిష్యత్తులో ఇకనుండి జరిగే అవినీతి పై తనదైన శరీరం ముందుకు వెళ్లి అడ్డుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

**సూర్య , నాగిరెడ్డిపేట్**

కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడి సందర్భంగా పరమర్శించడానికి వెళ్తున్న బిజెపి నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం అప్రజా స్వామికమని భారతీయ



జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ జిల్లా ఇన్చార్జి మురళీధర్ గౌడ్ నాగిరెడ్డిపేట పోలీసులు మండలంలోని మాల్ తుమ్మెద గేటు సమీపంలో అరెస్ట్ చేసి నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తో పాటు బాన్సువాడలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో గాయపడిన హిందూ సంఘాల నాయకులను పరామ ర్శించడానికి వెళ్తున్న తనను నాగిరెడ్డిపేట పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నాయకు లను పరామర్శించడానికి వెళ్తున్న ప్రభుత్వం అకారణంగా పోలీసులతో అరెస్టు చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రభుత్వం అకారణ ంగా బిజెపి నాయకులను అరెస్టు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మ్యాకల హ న్మండ్లు, మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, నాయకులు అంజయ్య, కిషన్, రాజు, గంగాధర్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై షీ టీమ్ ఆధ్వర్యంలో కళాబృందం అవగాహన సదస్సు




**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో వి కే వి ఫంక్షన్ హాల్ లో అది వారం షి టీమ్ ఆధ్వర్యం లో పోలీస్ కాల బృందం చే వేసవి కాలంలో జరిగే దొంగతనాలు ,సైబరు నేరాలపై అవగాహన కల్పించారు. షీట్ సభ్యులు మాట్లాడాతూ కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ బొజ్జ.మహేష్ సూచన మేరకు సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నంబర్.1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్,ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్త ఉండాలని ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు ఇంటి తాళంచెవి వెంట తీసుకెళ్ళాలని,మీరు వెళ్లే విషయం దగ్గరలోని పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఆభరణాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, పోలీసు కళాబృందం ఇచ్చే పాటల రూపంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇంచార్జి రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్, పీసీ.సాయిలు ఎల్లారెడ్డి షి టీమ్స్ .శ్రీశైలం , వి పి సి.సుప్రజ బ్లూ కోట్స్

## మున్సిపల్ వైస్ చైర్మన్ ను సన్మానించిన సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల లింగారెడ్డి ఆదివారం మెదక్ జిల్లా రామయంపేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగారెడ్డి మాట్లాడుతూ తనకు ఆప్త మిత్రుడైన పోచమ్మల గణేష్ సతీమణి నవనీత మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధికి నవనీత గణేష్ కృషిచేసి రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలకొండ తిరుపతిరెడ్డి,తక్కల రాజేందర్ రెడ్డి,సందుగారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**సూర్య నవీపేట్**

నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు నెలల పసి గుడ్డును కాలుతో తన్ని హత్య చేసిన నిందితులను 24 గంటలలో అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ



ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామ జాతరలో భాగంగా గుడిలోకి వెళ్లేం దుకు రసీదు తీసుకోలేదని గణేష్ అనే వ్యక్తిని చితకబాది మూడు గంటల పాటు హింసించి రెండు నెలల పసి గుడ్డును కాలుతో తన్ని విసిరి వేయ డంతో పాప అక్కడికక్కడే మృతి బాధాక రమని అన్నారు. పాప మృతికి కారకులైన శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ రెడ్డి తోపాటు వారి అనుచరులు 8 మంది పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్త ంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో రైతు సంఘం మండల కార్యదర్శి దేవేందర్ సింగ్, కెవిపిఎస్ నాయ కులు గౌతమ్, జెవివి జిల్లా హెల్త్ కన్వీనర్ రాజశేఖర్, సిఐటియు నాయకులు హైమత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న తుప్పు పట్టిన వాహనాలకు వేలం...!

**-ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ ఎండీ షాకీర్ అహ్మద్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో తుప్పు పట్టిన ఐదు వాహనాలకు, ఈనెల 25న వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎండీ షాకీర్ అహ్మద్ . సూర్య మేజర్ న్యూస్ అది వారం సాయంత్రం చరవాణిలో మాట్లాడారుఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ. కామారెడ్డి ఎక్సై జ్ సూపరింటెండెంట్ బి.హనుమంతరావు ఆదేశాల మేరకు గత 12ఏళ్ల క్రితం ఎన్డీపీ ఎస్ కింద పట్టుబడిన, తుప్పు పట్టిన వాహనాలతో పాటు ఒక హోండా యూనికార్న్ వాహనంకు వేలం నిర్వహిస్తామని తెలిపారు. వేలంలో పాల్గొన దల్చిన వారు 25న ఉదయం 11 గంటలకు నేరుగా ఎల్లారెడ్డి ఆప్కారి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఎక్సైజ్ సీఐ ఎండీ షాకిర్ అహ్మద్ పేర్కొన్నారు.

## 20 సంవత్సరాలకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో




చదువుకున్న 2005-06 సంవత్సరం 10 వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాలకు కలుసుకొని ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.ఆదివారం వారు చదువుకున్న పాఠశాలలో వారికి విద్యా బుద్దులు నేర్పిన గురువులకుతో కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.10 వ తరగతిలో చేసిన చిలిపి పనులు,ఆ మధుర జ్ఞాపకాలను నెమరు వేస్కుంటు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని ఉత్సాహంగా గడిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపధ్యాయులు సంగమేశ్వర్,రవీందర్, శ్రీనివాస్,ఇందిర, నర్సింలు,పూర్వ విద్యార్థులు కమ్మరి కిరణ్,సాయిబాబా,మార్గం రాజు,సంతు,ఆనంద్ లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య-నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2015-16 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 10 సంవత్సరాల తర్వాత అదే పాఠశాలలో ఒకరినొకరు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సునీత మాట్లాడుతూ. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అంతకుముందు ఉపాధ్యాయులను శాలువులతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, నవీన్ తో తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నిర్వాహకులు ప్రశాంత్, రాజు, మహేష్ లను ఉపాధ్యాయులు అభినందించారు.

## ఢిల్లీలో చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా అనేక దేశాల ప్రతినిధులు స్ఫూర్తి పొందారు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే గారు కోరారు. రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి , జిల్లా పదాధికారులు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కామారెడ్డి జిల్లా ప్రభరి విక్రం రెడ్డి యువ మోర్చా ప్రతినిధులు, మహిళా మోర్చా సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా యాప్‌తో రైతుల తిప్పలు

(మొదటి పేజీ తరువాయి)

**- స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం...**

గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది చిన్న,సన్నకారు రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్‌ఫోన్లు లేవు. కేవలం సాధారణ (కీప్యాడ్) ఫోన్లు మాత్రమే ఉండటంతో యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవడం వారికి సాధ్యపడటం లేదు.

**- స్టాక్ లభ్యతపై స్పష్టత లేకపోవడం...**

యాప్‌లో స్టాక్ ఉన్నట్లు చూపించినా, క్షేత్రస్థాయిలో డీలర్ల వద్దకు వెళ్లేసరికి యూరియా అందుబాటులో ఉండకపోవడం వల్ల రైతులు సమయం, డబ్బు వృధా చేసుకుంటున్నారు.

**- అవగాహన కల్పించడం..**

రైతులకు దీనిపై అవగాహన కల్పించడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇవ్వాల్సిన రైతులు కోరుతున్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**సూర్య డిచ్‌పల్లి**

డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే మరియు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్ మహాత్మ జ్యోతి రావు పూలే, అంబేద్కర్ సంఘం బర్దిపూర్ అధ్యక్షులు జెల్ల బాబు, ఉపాధ్యక్షుడు జాంపండ్ల నర్సయ్య, క్యాషియర్ జాంపండ్ల సాయిలు, కార్యదర్శి దాసరి చందు, గ్రామ విగ్రహ దాత కోట్ల భాస్కర్, మరో విగ్రహ దాత ఎయ్యి జమున శివ కృష్ణ, ఉప సర్పంచ్ తోట మహేష్, గద్దె దాత నీ రెడీ పద్మారావు , వార్డు సభ్యుడు గంధం భాస్కర్, నీ రెడీ దేవరాజ్, మేక కిష్టా రెడ్డి, ముచ్చుపాలు, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, ఆరేపల్లి సర్పంచ్ పెంటాజి,



మాజీ సర్పంచ్ ఈగ నారాయణరెడ్డి, సామ్సన్, ఎడ్ల ఆనంద్, ధర్మ గౌడ్, న్యాసం రాజేశ్వర్, కొన్నే మహేష్ గ్రామ దళిత సంఘ సభ్యులు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ మహాత్ముల విగ్రహాలను గ్రామంలో ప్రతిష్టించుకుంటే మహాత్ముల భావజాలలో మదిలో మెదులుతా యని మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు అమోఘమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వలనే దేశా భివృద్ధి ప్రాంతాభివృద్ధి జరుగుతున్నదని, ప్రతి ఒక్కరూ బాగా చదివి మేధావులు కావాలని చదువు వలననే అభివృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరూ మహాత్ములను ఆదర్శంగా తీసుకొని తన జీవన సరళిని మరల్చుకోవాలని మహాత్ముల అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. బర్దిపూర్ గ్రామంలో ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని, ఇండ్ల స్థలాలు లేనివారికి 70 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణాన్ని చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అంది స్తామన్నారు. అనంతరం దళిత సంఘ నాయకులు డాక్టర్ భూపతిరెడ్డిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## బస్సాపూర్ సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్ల పనులను స్థానిక సర్పంచ్ పోలపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్సాపూర్ గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సునీల్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ వల్లే రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి బాట పట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేట మండల ఫోరమ్ ఎన్నికలు ఏకగ్రీవం

### - ఉప సర్పంచ్ అధ్యక్షుడిగా మీర్ ఇమ్రాన్ అలీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో ఆదివారం ఉప సర్పంచ్ మండల ఫోరమ్ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 13 గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్లు హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచులు ఏకగ్రీవంగా మండల ఫోరమ్ కమిటీని ఎన్నుకున్నారు. మండల ఫోరమ్ అధ్యక్షుడిగా మీర్ ఇమ్రాన్ అలీ, ఉపాధ్యక్షుడిగా వెంక గౌడ్, జనరల్ సెక్రటరీగా మహేష్, కోశాధికారిగా వెంకట్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా షామయ్య, బలరాం ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేస్తామని అన్ని గ్రామాల సమన్వయంతో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని పీతురు వాగు వద్ద ప్రభుత్వం నిర్మించిన నీటి కుండీని జెసిబి తో ధ్వంసం చేసి స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం వార్డు సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన పేచికారి గిరిధర్ అనే వ్యక్తి 15 రోజుల క్రితం నిర్మించిన నీటి కుండీని జెసిబి తో శనివారం ధ్వంసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాక్షరి, ఆకుల రవి, కర్రోళ్ల రాజు, గజ్జె వేణు కుమార్ తదితరులు ఉన్నారు

## లయన్ విజయానంద్ కు ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డ్ మరియు డిస్ట్రిక్ట్ గవర్నర్ మెడల్

**సూర్య ఇందూర్**



సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320D ఎంపవర్ అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో నిజామాబాద్ ఇందూర్ క్లబ్ కు చెందిన జిల్కార్ విజయానంద్ కు ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డ్ మరియు డిస్ట్రిక్ట్ గవర్నర్ మెడల్ ను 2024-25 డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి అందచేశారు. 2024-25 సంవత్సరంలో వారి జోన్ పరిధిలోని ఇందూర్, కామారెడ్డి, కామారెడ్డి వివేకానంద, సదాశివనగర్ క్లబ్బులు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభిం చింది. ఈ సందర్భంగా లయన్ విజయానంద్ ఆనందం వ్యక్తం చేస్తూ తమ జోన్‌కు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఘట్టమనేని బాబురావు విశిష్ట అతిథి సూర్యరాజ్ గారు 2025-26 గవర్నర్ అమర్నాథ్ రావు,ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయలక్ష్మి , సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహ రాజు, ప్రవీణ్ మంత్రి, శ్రీధర్, మధు,మరియు డిస్ట్రిక్ట్ 320ఐ కి చెందిన పూర్వ గవర్నర్లు, లయన్ అధికారులు, వివిధ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు 2003-04 పదోతరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు స్థానిక పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు.


## కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ కాల్పోల్ తండాలో జరిగిన ఘర్షణకు సంబంధించి రెండు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు గ్రామములో శాంతి భద్రతలపై పరిరక్షణకు పోలిసు శాఖ కట్టు దిట్టమైన చర్యలు చేపట్టిందని, ప్రజలు ఎటువంటి వదంతులను నమ్మవద్దని కోరారు.

## రామేశ్వర్ పల్లి ఆడబిడ్డకు మేయర్ పదవి రావడం అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కూరగాయల ఉమారాణి రమేష్ కు నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్ పదవి లభించడం అభినంద నీయమని, ఆమె బంధువులు తేలు ధర్మ స్వామి చెప్పారు. మేయర్ పదవి చేపట్టిన అనంతరం తన తల్లి గారి ఊరైన రామేశ్వర్ పల్లి కి వచ్చిన ఉమారాణి రమేష్ దంపతులకు ఆమె బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామేశ్వర్ పల్లి ఆడబిడ్డ నిజామాబాద్ మేయర్ గా ఎన్నిక కావడం గ్రామానికి కాకుండా జిల్లాకే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దాసరి నాగరాజు,తేలు రాజస్వామి ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



బోధన్ మున్సిపల్ చైర్మన్ పర్సన్ తుమ్మ పద్మ శరత్ రెడ్డి దంపతులను రెంజల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు, సాటాపూర్ సర్పంచ్ లచ్చ వార్ సుహాసిని నితిన్ సన్మానం చేపట్టారు. ఆదివారం బోధన్ పట్టణంలోని వారి స్వగృహంలో చైర్మన్ దంపతులను కలిసి పూలమాల శాలువులతో సన్మానం చేసి, పుష్పగుచ్ఛాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు, వార్డు సభ్యుడు నితిన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాకేష్, గ్రామ అధ్యక్షులు కంఠం గంగారం, తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతం లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆది వారం మంచి రోజులు సంద ర్భంగా భక్తుల రద్దీ కనిపించింది. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, హైదరాబాద్, ముంబై తదితర ప్రాంతాల నుంచి తండోప తండాలుగా భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. వాహన పూజలు, పుట్టు వెంట్రుకలు, గండదీపాలు, ఒడిబియాలు, పుట్టుపంచలు సమర్పిం చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసులు కూడా భద్రతా చర్యలు చేపట్టి రద్దీని నియంత్రించారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా గ్రామంలో సీఎంఆర్ చెక్కులు గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్ కిషన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరిగంగాధర్ చేతుల మీదుగా పంపించేశారు. ఆలీ నరహరి 26000 ,ముసుకు నవీన్ 9000 రూపాయలు చొప్పున చెక్కులు అందజేయడం జరిగింద ని తెలిపారు. వీరు ఇరువురు సీఎం రేవంత్ రెడ్డి కి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి కి బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గడ్డల నరసయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిజా నిజాలు ప్రజల ముందు తేలాల్సిందే

**- కలెక్టర్ కార్యాలయంకు రావడానికి సిద్ధం - సమయం చెప్పండి ఎమ్మెల్యే గారు - ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సందీప్ కుమార్**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

రాజకీయ లబ్ది కోసం కాకుండా నిజాయితీగా అక్రమాలను వెలికి తీసే ఉద్దేశం మీకు ఉంటే ఎమ్మెల్యే గారు సమయం చెప్పండి కలెక్టర్ ఆఫీస్ కు ఆధారాలతో వస్తామని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సమయం ఖరారు చేయండి సోమవారం రోజున కలెక్టరేట్ వద్ద ఏ సమయానికి చర్చకు రావాలో మీరే స్పష్టం చేయాలి ఎమ్మెల్యే గారు అని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల్లో జరిగిన అక్రమాలపై సోమవారం రోజున కలెక్టరేట్ వద్ద ఆధారాలతో



వస్తానని మీరు ఇచ్చిన పిలుపుకు ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం స్వాగతిస్తుందని జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యలపై ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కళాశాల భూముల విషయంలో ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు రాజీలేని పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఎమ్మెల్యే గారు మీరు విసిరిన సవాలు మేము స్వీకరిస్తున్నాం. చర్చకు రావడానికి మేము పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాం. కళాశాల భూముల్లో జరిగిన అక్రమాలను ఆ భూములు ఎలా అన్యాక్రాంతమ య్యాయి ప్రతి అంశాన్ని ఆధారాలతో సార్ నిరూపించడానికి మా వద్ద సాక్ష్యాలు సిద్ధంగా ఉన్నాయి. తమరు సమయం ఖరారు చేస్తే తాము ఆ సమయానికి ఆధారాలతో రావడానికి సిద్ధంగా ఉన్నామని సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, రాజా గౌడ్, గంప ప్రసాద్, వడ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రారంభించాలి

**- విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కోతిమీర్కర్ వినయ్ కుమార్**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోతిమీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా అధికా రపక్ష ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అలీ మరియు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అవినీతి ఆరోపణలపై పరస్ప రం ప్రెస్ మీట్లు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. నిజంగా అభివృద్ధి పట్ల శ్రద్ధ ఉంటే, తమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని డిమా ండ్ చేశారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ఉన్నత విద్యా కోర్సులు అందుబాటులో లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా



విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా ఎంబీఏ, ఎంసీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గతంలో షబ్బీర్ అలీ కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించ డం లేదన్నారు.ఎంబీఏ, ఎంసీఏ చదవాలంటే విద్యార్థులు నిజామాబాద్ లేదా హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందని, అక్కడ అధిక ఫీజులు, వసతి ఖర్చులు భరించలేక పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విద్యాసంవత్సరం నుంచే కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రారంభించాలని, అలాగే జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మరియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు మాజీ మంత్రివర్యు ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ గారు మరియు స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి గారు చొరవ చూపి కామారెడ్డి ని ఎడ్యుకేషన్ హబ్బుగా తీర్చిదిద్దాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్, సురేష్, అంజి, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నాయకుడు కైలాష్ శ్రీనివాస్ పై చేసిన ఆరోపణలు నిరూపించాలి

**- భేషరతుగా క్షమాపణలు చెప్పాలి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పై ఆర్య వైశ్యుడు అయినా మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ 39వ వార్డ్ కౌన్సిలర్ మోటూరి శ్రీకాంత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించు కోవాలని చేసిన ఆరోపణలకు రుజువులతో సిద్ధంగా ఉండాలని కామారెడ్డి పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు సవాల్ విసిరారు. ఆదివా రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చేసిన అవినీతి పై ఆరోపాలు చేస్తూ ఘాటుగా విమర్శిం చారు. వైశ్య సంఘశీ విలువలు దిగజార్చే విధంగా మాట్లాడడం సభ్యత సంస్కారం మరిచి మాట్లాడిన మోటూరి శ్రీకాంత్ చేసిన ఆరోపణలు రుజువు చేయడానికి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి తడి బట్టలతో రావాలని సవాల్ చేశారు. ఆర్యవైశ్యులను షబ్బీర్ అలీ బనియా



మక్క లవడాలు అని తిట్టినట్టు ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలను రుజువు చేయాలని వారు డిమాండ్ చేశారు. మచ్చలేని మా నాయకుడు షబ్బీర్ అలీపై ఆరోపణలు చేయడం నీకు తగునా అని వారు ప్రశ్నించారు. కౌన్సిలర్ గా కొనసాగి నన్ని రోజులు నీవు చేసిన అవినీతి చిత్ర తమ వద్ద ఆధారాలతో ఉందని నీవు పెట్టుకున్న వాచ్ కూడా అక్రమంగా నిర్మించినఒక బిల్డర్ ఇచ్చిన గిఫ్ట్ కాదా అని వారు ప్రశ్నించారు. ప్లాట్లు తగాదాలు సెటిల్మెంట్స్ చేసి సంపాదించిన అక్రమ సంపాదన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వాటిని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని మా నాయకుడు కైలాస్ శ్రీనివాసరావు పై చేసిన ఆరోపణలకు రుజువుల తో అమ్మవారు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రుజువు చేయాలని తేదీ సమయం ఎప్పుడు తెలియజేస్తే అప్పుడు మేము రావడానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య ప్రతినిధులు లక్ష్మి రాజ్యం ముప్పారపు ఆనంద్ గంప ప్రసాద్ పెన్సిల్ వారి శ్రీకాంత్ కైలాస్ లక్ష్మణరావు కస్తూరి నరహరి కొత్త బీమా రాజ్ రమేష్ దోమకొండ శ్రీనివాస్ పార్శి గంగరాజు పిప్పిరి చందు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దోమకొండ మాజీ జెడ్పిటిసి గండ్ర మధుసూదన్ రావు కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్ పరామర్శించారు. మాజీ జడ్పిటిసి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని, దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి మాజీ



జెడ్పిటిసి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ సర్పంచ్ లోపల్లి శ్రీనివాస్ రావు, అంచనూర్ సర్పంచ్ నరేష్, పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ సాయి గౌడ్, నాయకులు కుంభాల రవి యాదవ్, కృష్ణాజీ రావు,కాసర్ల స్వామి,బోరెడ్డి కిషన్ రెడ్డి, గజవాడ శ్రీకాంత్,సంజీవరెడ్డి మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఆడ కూతురు పెళ్లికి 5 వేలు విరాళం అందజేసిన సర్పంచ్

**- ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్పంచ్**

**- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**


**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని వదలపర్తి గ్రామంలో ఆదివారం జరిగిన ఓ ఆడ కూతురు పెళ్లికి గ్రామ సర్పంచ్ సత్య బోయిన పద్మ నారాయణ ఐదువేల రూపాయల విరాళాన్ని అందజేశారు. సర్పంచ్ పద్మ నారాయణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల హామీలో భాగంగా తాను వదలపర్తి గ్రామంలోని ఏ ఇంటిలోనైనా ఆడ కూతురుకు పెళ్లి జరిగితే 5000 రూపాయలు ఉచిత ంగా అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హామీలో భాగంగా సర్పంచ్ ఎన్నికల అనంతరం గ్రామంలో మొట్టమొదట జరిగిన చాకలి సాయిలు కూతురు పెళ్లికి 5 వేల రూపాయలు వితరణ చేయడం జరిగిం దన్నారు. గ్రామంలో జరిగిన ఆడ కూతురు పెళ్లికి 5000 రూపాయలు అందజేయడంతో గ్రామ సర్పంచ్ పద్మ నారాయణ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యబోయిన పద్మ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 20 వార్డు కళ్యే సావిత్రి సత్యం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పట్టణంలోని 20 వ వార్డు లో గల ప్రధానమైన సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరికి పారదర్శ కతో అందించే విధంగా పని చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, కౌన్సిలర్ సిద్దిక్ యూత్ కాంగ్రెస్ నాయకుడు గౌడుగుల శ్రీనివాస్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**సూర్య బాల్కొండ / మెండోరా**



మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన ఒకరు మృతి చెందరు, పోలీస్ వారు తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయం త్రం బుస్సాపూర్ గ్రామానికి చెందిన ధోనీ పోశెట్టి o/శ్రీ ఆశన్న 56 సంవ త్సరాలు వ్యవసాయ కూలీగా పనిచేసే అతను వ్యవసాయ పనులు ముగిం చుకుని తిరిగి ఇంటికి తన టీవీఎస్ ఎక్స్ఎల్ పైన వస్తుండగా బుస్సాపూర్ గ్రామ శివారులో గల రోడ్డు మలుపు దగ్గరకి రాగా నిర్మల్ వైపు నుండి ఆర్మూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ లహరి బస్సు డికొట్టినది అన్నారు , పోశెట్టి కి చెవులు ముక్కు మరియు కాలికి రక్త గాయాలు అవ్వగా అతనిని చికిత్సని మిత్తం నిర్మల్ తరలించగా అప్పటికే చనిపోయినట్టు డాక్టర్ తెలిపినాడు అని మృతుని భార్య ధోనీ వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని మెండోరా ఎస్ఐ సుహాసిని పేర్కొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సర్పంచ్

**సూర్య రెంజల్**

బోధన్ మున్సిపల్ చైర్మన్ పర్సన్ తుమ్మ పద్మ శరత్ రెడ్డి దంపతులను రెంజల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు, సాటాపూర్ సర్పంచ్ లచ్చ వార్ సుహాసిని నితిన్ సన్మానం చేపట్టారు. ఆదివారం బోధన్ పట్టణంలోని వారి స్వగృహంలో చైర్మన్ దంపతులను కలిసి పూలమాల శాలువులతో సన్మానం చేసి, పుష్పగుచ్చాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు, వార్డు సభ్యుడు నితిన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాకేష్, గ్రామ అధ్యక్షులు కంఠం గంగారాం, తదితరులు ఉన్నారు.